కర్నూలు । నంద్యాల
వార్త
16 జూన్ 2025 సోమవారం పేజీలు 4

# భక్తులతో పోటేత్తిన శ్రీశైలక్షేత్రం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్15, ప్రభాతవార్త**
అష్టధశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లంగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని పోటేత్తిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జన సందోహంతో నిండుకుంది. వేసవి సెలవులు ముగుస్తుండడంతో భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహాదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపథ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

## సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**- అధికారులను ఆదేశించిన మంత్రి బిసి.జనార్ధనరెడ్డి**

**నంద్యాల, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి**
క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనపై వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లుభవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి. జనార్ధనరెడ్డి ఆదేశించారు. ఆదివారం ఉదయం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచి ్చన పలు వినతులను మంత్రి బిసి స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను చిత్తశుద్ధితో పరిష్కరించి బాధితులకు త్వరగా నాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తనకు అందించిన వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. చట్టబద్ధంగా ఉన్న సమస్యలు సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కారానికి కృషి చేశామన్నారు. అందిన వినతులకు సంబంధించి మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అర్జీల సీ ్వకరణ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమినాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# తల్లికి వందనంతో.. విద్యావికాసం..!

- మరింత విస్తరించాలని సూచనలు
- షరతులు సడలించాలని డిమాండు
- తల్లికి వందనంలో భారీగా అవకతవకలు?



**కర్నూలు, జూన్15, ప్రభాతవార్త ప్రతినిధి:**
కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల అమలులో భాగంగా తల్లికి వందనం కార్యక్రమానికి మిశ్రమ స్పందన లభిస్తున్నది. అనుకూల, ప్రతికూల అభిప్రాయాలు ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి. పేద బడుగువర్గాల విద్యార్థుల విద్యావికాసానికి తల్లికి వందనం ఎంతో దోహదం చేస్తుందని హర్షాతీరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలనే తేడాలేకుండ ఈ పథకాన్ని వర్తి ంపజేశారు. ఈనెల 12న ప్రారంభించిన ఈ పథకంలో భాగంగా రెండు ప్రభుత ్వ ఉత్తర్వులు 26, 27లను విడుదల చేసింది. ఒక్కొ విద్యార్థికి రూ.15వేలు ప్రతి ఏటా ఇవ్వనుంది. ఇందులో రూ.13వేలు తల్లికి వందనం క్రింద తల్లు లఖాతాలోకి, తల్లి లేకుంటే తండ్రి ఖాతాలో జమచేయనుంది. తల్లిదండ్రులు లేని పిల్లలకు వారి సంరక్షకులకు ఇవ్వనుంది. ఏ దిక్కులేక అనాథలకు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పంపిణీ చేయబడుతుంది. మరో రూ.2వేలను పాఠశాలల్లో టాయిలెట్స్, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం కేటాయించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల పిల్లలకు వర్తింపజేస్తునా ్నరు. 2025-26 విద్యాసంవత్స రం నుంచి అమలయ్యే పథకానికి కొన్ని నిబంధనలు విధించారు. 75శాతం హాజరు, తెల్లరేషన్‌కార్డు ఉన్నవారికి, గ్రామాల్లోనెలకు రూ.10వేలు, పట్టణాల్లో రూ.12వేలుఆదాయానికి మించని కుటుంబీకులకు వర్తిపనున్నారు. అయితే మూడెకరాల మాగాణి, పది ఎకరాల మెట్టభూమి, పట్టణాల్లో 1000అడుగుల స్థలం మించరాదని, అలాగే కుటుంబ సభ్యుల్లో ఏ ఒక్కరికి నాలుగు చక్రాల వాహనాలు ఉండరాదనే నిబంధన పెట్టింది. ఆదాయం పన్ను చెల్లించే వారు అనర్హులు. ఫీజు రీఎంబర్స మెంట్ సౌకర్యం ఉన్న ఐఐటి, పాలిటెక్నిక్ చదివే పిల్లల తల్లులు ఈ పథకానికి అనర్హులని తెలిపింది. తదితర నిబంధనలతో సర్వే నిర్వహించి ఒకటి నుంచి ఇంటర్‌వరకు చదివే అర్హులైన వారి జాబతాను తయారు చేశారు. ఈ జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రకటించారు. తల్లికి వందనం పథకం క్రింద నేరుగా తల్లుల ఖాతాల్లో నగదు జమ అవుఉతుంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం విధించిన నిబంధనలతో కొన్ని వర్గాల వారికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తమవుతుంది. అల్ప ఆదాయం ఉండే వర్గా లు నష్టపోయారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సి ంగ్ ఉద్యోగులకు ఈ పథకం వర్తింపజేయాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా తల్లికి వందనం పేరుతో పలుచోట్ల అవకతవకలు జరిగినట్లు సమాచారం. డోన్ పట్టణానికి చెందిన ఒక మహిళ పేరుతో 37మంది పిల్లులు ఉన్నట్లు, వీరంతా ఒకే ఆధార్ కార్డుతో రికార్డులకు ఎక్కడంతో ఒక్కొక్కరికి రూ.13వేల ప్రకారం రూ.4.81 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ కాను ంది. నంద్యాల జిల్లా ప్యాపిలిలోని ఇదే పరిస్థితి చోటుచేసుకుంది. ఒకే ఆధార్ కార్డుతో 69మందికి రూ.8.97లక్షలు జమకానుంది. ఒకే ఆధార్‌కార్డుతో నమోదైన విద్యార్థుల సంఖ్యపై అధికారులు, ప్రభుత్వం విచారణ జరిపి అర్హు ్వలకు న్యాయం చేయాల్సి ఉంది. నిబంధనల పేరుతో కోతలు విధించరాదని సిపిఐ, సిపిఎం పార్టీలతో పాటు అనుబంధ విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. గ్రామాల్లో రూ.2.50లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.3లక్షలకు వర్తింపజేయాలని వామ పక్షపార్టీలు, వాటి అనుబంధ విద్యా సంఘాలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజ ్ఞప్తులను పరిగణలోనికి తీసుకుని అందరికి న్యాయం చేస్తుందా అనే విషయం కోసం వేచి

## త్వరలో ఎపిలో మరో పథకం అమలు..!?

**- 18ఏళ్లు నిండిన మహిళల ఖాతాలో రూ.18,000**



**నంద్యాల, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి**
మూడు రోజుల క్రితం తల్లికి వందనం పథకాన్ని అమలుచేసిన రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభు త్వం18సంవత్స రాలు నిండిన మహిళలకు వారిఖాతాలో రూ.18 వేలు జమచేసేందుకు సిద్ధమవుతుంది. ఇది మహిళలకు ఎంతో సంతోషకరమైన వార్త. అధికారంలో ఉన్న కూటమిప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా ఆడబిడ్డ నిధిపథకం క్రింద 18సంవత్స రాలు నిండిన మహిళలకు ప్రతినెల రూ.1500 ప్రకారం ఏడాదికి రూ18వేల ఆర్థికసాయం అందించేందుకు సిద్ధమైంది. అర్హులైన ప్రతిమహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే ఈ పథకం ఉద్దేశం, ఈ పథకం ద్వారా 18 నుంచి 59 మధ్య వయసుగల అరు ్హలైన ప్రతిమహిళకు నెలకు రూ.1500 నేరుగా వారి ఖాతాలో జమ చేయనున్నారు. త్వరలో ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రికా ఉన్నట్లు తెలుస్తుంది. కూటమి ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో ఆడబిడ్డ పథకం అమలు కోసం రూ.3,341.82కోట్ల నిధులు కేటాయించింది. ఈ మొత్తంలో బిసిలకు రూ.1069.78కోట్లు కేటాయించగా మిగిలిన మొత్తంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళల కోసం రూ.629.37కోట్లు, మైనార్టీ ఆడబిడ్డలకు రూ.83.79కోట్లు, మిగిలిన మొత ్తంలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాల మహిళల కోసం కేటాయించారు. అయితే ఇందుకు సంబంధించి అధికారిక వెబ్‌సైట్ అందుబాటులోనికి రాలేదు.

## పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

**- చదువుకున్న పాఠశాలకు మన వంతు సహాయం చేయాలి**



**నందికొట్కూరు, జూన్ 15, ప్రభాతవార్త:**
మనం చదువుకున్న పాఠశాలకు మన వంతు సహాయంగా అభివృద్ధి చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలోని సుబ్బారావుపేటోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13 లక్షల డిఎంఎఫ్ నిధుతో చేపట్టే అభివృద్ధి(మరమ్మత్తుల) పనులకు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య, కలెక్టర్ పి. రంజిత్‌బాషా శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కలెక్టర్ ఆయన చదివిన పాఠశాలను గుర్తుపెట్టుకొని అభివృద్ధికి సహాకరించడం హార్షణీయమన్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణ తరువాత డివైడింగ్ నిలిచిపోయిందని దానిపై నేను ప్రత్యేక శ్రద్ద తీసుకొంటున్నామని త్వరలోనే సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. అలోగే ఈ ప్రాంతంలో పదవ తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థుల డ్రాప్‌ఔట్ అధికంగా ఉందని, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలను తీసుకు వచ్చేందుకు కలెక్టర్ కృషిచేయాలని, అలాగే నందికొట్కూరు ప్రాంతంలో ఉన్నటువంటి కుటుంబాల తలసరి ఆదాయం పెంచేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు డిఎంఎఫ్ నిధుల కింద రూ.13లక్షలతో కాంపౌండ్ వాల్, పెయింటింగ్, రూముసీలి ంగ్, మినరల్ వాటర్ పా ంట్ తదితర 5ముఖ్యమైన పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, అదే విధంగా ప్రధానోపాధ్యాయులు మరో కొన్ని సమస్యలు తన దృష్టికి తెచ్చారని వాటిని కూడా రెండు నెలల్లో పరిష్కారించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. విద్యార్థులు చదవుతో పాటు క్రీడలకు ప్రాధాన్యయత ఇవ్వాలని గతంలో ఈ పాఠశాల మైదానంలో క్రికెట్ బాలిబాల్ వంటి ఆటలు ఆడేవారమని కలెక్టర్ గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డియస్సీ ద్వారా జిల్లాలో 2,600ల పోష్టులు భర్తీ చేయడం జరుగుతుంద న్నారు. మనం చదువుకున్న పాఠశాఆలలకు చదువుకునే రోజులలో సాఆయం చేసిన వ్యక్తులకు తిరిగి రుణం తీర్చుకునేందుకు కృషి చేయాలన్నారు, పి.4 కార్యక్రమంలో భగంగ 69 మందిని మార్గదర్శ కులలుగా బంగారు కుటుంబాలకు టైఆఫ్ చేయడం జరిగిందన్నారు, ఇందులో భాగంగా కర్నూలు నగరంఓ రూ, 4కోట్లతో నిర్మించిన స్టేడియంను త్వరలో ప్రారంభించడం జరుగుతందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శ్యాముల్‌పాల్, మున్సి పల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమీషనర్ ఎస్. బేబి, పి. ఆర్. డి. ఈ. కౌన్సి లర్లు దేశెట్టి సుమలత, మొల్ల జాకీర్‌హుస్సే న్, ధర్మారెడ్డి, చాంద్‌బాష, టిడిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.



## బిసిలకు పెద్దపీట వేస్తున్న తెలుగుదేశం పార్టీ

**- నాగేశ్వరయాదవ్ ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రులు బిసి, ఫరూక్**



**నంద్యాల, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి**
తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి బిసిలకు పెద్దపీట వేస్తున్నదని రాష్ట్రరోడ్ల భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి. జనార్ధనరెడ్డి, రాష్ట్రన్యాయశాఖ ముస్లింమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్‌లు అన్నారు. నంద్యాల వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఆదివారం ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిఎంఎస్‌చైర్మన్‌గా నాగేశ్వరయాదవ్ ప్రమాణ స్వీకారోత్స వంలో మంత్రులు బిసి. జనార్ధనరెడ్డి, ఎన్ఎండి. ఫరూక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డిసిఎంఎస్ చైర్మన్‌గా ప్రనమాణస్వీకారం చేసిన వై. నాగేశ్వరయాదవ్, డైరెక్టర్లను, కర్నూలు డిసిసిబి చైర్మన్‌గా ఎన్నికైన విష్ణువర్ధన్‌రెడ్డిని అభినందించారు. అనంతరం మంత్రి బిసి. జనార్ధనరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిఎంఎస్ చైర్మన్‌గా నాగేశ్వరయాదవ్‌ను ఎంపికచేయడం ఇందుకు నిదర్శనమన్నారు. బిసిల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమైందన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నప్పటవికి 2024లో పార్టీకి అఖండవిజయం అందిస్తామనే నమ్మకంతో పార్టీశ్రేణులు ముందుకు సాగి తిరుగులేని విజయాన్ని అందించాయన్నారు. మూడు దశాబ్దాల రాజకీయప్రస్తానంలో నాగేశ్వరయాదవ్ అనేక ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ కోసం కష్టించి పనిచేయగా ఫలితంగా నేడు డిసిఎంఎస్ చైర్మన్ పదవి దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ అందరిసేవలను వినియోగించు కుని వారికి సరైన సమయంలో గుర్తింపు నిస్తుందన్నారు. దేశంలో కోటి పార్టీ సభ్యత్వాలు కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఇది యువత నారాలోకేష్ ద్వారా సాధ్యమైందని మ ంత్రి బిసి. జనార్ధనరెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో ప్రమాదపుటంచుల్లో.. దేవస్థానం సత్రం..?

**: ఊడలు పారిన ఇళ్లలో బ్రతుకు జీవనం...!**
**: భయం గుప్పిట్లో క్షణ క్షణం క్షేత్ర నివాసితులు...!**



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్15, ప్రభాతవార్త :**
క్షణ, క్షణం ఓ భయం. ఊడలు వ్రేళ్లని కోని పోయిన ఇళ్లలో బ్రతుకు జీవనం. ప్రమాదం ఏ మూలన పోంచి ఉందో అయేమయం. ఎటుపోలేని దుస్థితి. ఏటికి ఏండ్లు గడచి శిథిలవ్యవస్థకు చేరుకుంది దేవస్థానం సత్రం(పెద్ద సత్రం). చూడు చూడు నావైపు చూడు అంటూ దేవస్థానం అధికారులను వేడు కుంటుంది. ఇంజనీర్లు నాకు ఇచ్చిన గడువు ముగిసింది. ఎటుతేలని స్థితిలో నా మాటున, నా చాటున చిన్న, పెద్ద, ముసలి, ముతక, తేడా లేకుండా తల దాచుకుంటూ బ్రతుకు జీవనం సాగిస్తున్న వారిపై నా వ్యధ, నా అవేదన. ఈ ఇరుకు గదుల్లో ఉంటున్న వీరి తిప్పల అ శ్రీశైల మల్లన్నకే ఏరుక. నేను కూలిపోక మునుపే ఈ ఇరుకు గదిలో నివాసం ఉంటున్న వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలిస్తే బాగుంటుంది. నాపై వచ్చని చెట్లు ఏపుగా పెరుగుతూ గోడల సందుల నుండి నా వ్రేళ్లు, ఊడలు సందులు సందు లుగా చేసుకుంటూ సాగిపోతునా ్నను. బలమైన వర్షాలు ఏడతేరిపి లేకుండా కురిస్తే గోడల సందుల్లోకి నీరుపోయి కూలి పోయేంతగా పట్టుతప్పుతానే మోనన్న అందోళన నాలో మొదలైంది. నన్ను తీక్షణంగా చూడు



నాకు ఇంకా పట్టు ఉందటవా..? ఇప్పటికే అక్కడక్కడ పెచ్చులూడి హెచ్చరిక చేస్తున్నాను ఓ అదికారి, ఓ ఇంజనీరు. నీకు నిత్యం నీ కళ్లెదుటే ప్రత్యక్షంగా ఉనా ్నను. ఈ నివాస గృహలు శ్రీశైలం మల్లన్న ఆలయంకు కూత వేటు దూరంలోనే కూలిపోయేందుకు..? సిద్దంగా ఉన్నాను. ఈ శ్రీశైలం సత్రం(పెద్ద సత్రం)ఆంద్రప్రదేశ్ హిందూమత ధర్మదాయ కమీషనర్ పైడి లక్ష్మయ్య బి.ఏ.బి.ఎల్ వారిచే శంకుస్థాపన జరిపించబడింది. అప్పటి కార్య నిర్వహాణాదికారి సి. రాజగోపాలరాజు. గడచిన ఏండ్లలో 01-3-1959వ సంవత్స రంలో పునాది వేశారు. 64 నుండి 65 సంవత్స రాలు గడుస్తున్నాది శ్రీశైలం సత్రం. కాల క్రమేనా శ్రీశైలం సత్రం కాస్త పెద్ద సత్రంగా పేరుంది రమారమి 80 నుండి 90 కుటుంబాలకు అశ్ర యంగా మారింది. ఈ శిదిలవ్యవస్థకు చేరిన ఇండ్లల్లో ఉంటున్నావారిని దృష్టిలో ఉంచుకోని పెచ్చులూడి పడుతూ భయంతో గడుపుతున్నా వారికి శ్రీశైలదేవస్థానం కార్యని ర్వహాణాధికారి శ్రీనివాస రావు, అధికారులు త్వరితగతిన క్షేత్రస్థాయి లో పరిశీలించి సురక్షితమైన నివాస గృహాలకు తరలింపు చేయాలని నివాసితులు అధికారులను వేడుకుంటున్నారు.



## కూటమి పాలన.. ప్రజలకు వెన్నుపాటు..!

**- చేడు పాలనపై వెన్నుపాటు పుస్తకాన్ని అవిస్కరించిన కర్నూలు జిల్లా వైసీపీ నేతలు**



**కర్నూలు విద్య, జూన్ 15, ప్రభాతవార్తః**
కర్నూలు జిల్లా వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ముఖ్య నేతలతో కలిసి పార్టీ రూపొందించిన వెన్నుపాటు పుస్తకాన్ని అవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి , ఎమ్మెల్సీ మధుసూదన్, మేయర్ బి వై రామయ్య, మాజీ ఎంపీ బుట్టా రేణుక, కోడుమూరు ఇంచార్జీ ఆదిమూలపు సతీష్, కెడిసిసి బ్యాంకు మాజీ చైర మ్న్ విజయ మనోహరి, రాష్ట్రకార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈసందర ్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఏడాది క్రితం ఇదే రోజుచంద్రబాబు నేతృత్వంలో ఏర్పడి కూటమి ప్రభుత్వం రా ష్ట్రాన్నిచీకటియుగంలోకి నెట్టివేసిందని ఈ ఏడాది కాలపు పాలనతో ప్రజలకు వెన్నుపాటు పొడిచిందని విమర్శించారు చంద్రబాబు, లోకేష్‌లు రాష్ట్రంలో రెడ్‌బుక్ పేరిట ఒక అరాచక పాలనకు నాంది పలికారన్నారు. గతంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అంటే ప్రజలకు నమ్మకమైన పాలన గుర్తుకు వస్తుంది, కానీ ఇప్పుడు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వహిస్తున్న శైలిలో ప్రజలకు నిస్సా హయత నిరాశ న్యాయ వ్యవస్థల నిర్వీర్యత ప్రజాస్వామ విధ్వంసమే ముందు చూపుతుందన్నారు. ఈ వెన్నుపాటు పుస్తకంలో వ్యవస్థలు కుప్పకూలిపోవడం నుండి ప్రజల ఆర్థిక భద్రత కోల్పోవడం వరకు పలు కీలక అంశాలు స్పష్టంగా పొందుపరిచామన్నారు. గత ఐదేళ్ళ జగనన ్న పాలనలో అభివృద్ధి సంక్షేమం పారదర్శక పాలనకు నాంది పలికినట్టు గుర్తుచేశారు. కానీ 2024లో మూడు పార్టీల కూటమిగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఏడాది కాలంలో ఒక హామి కూడనేరవేర్చలేదని విమర్శించారు.

# డిఎస్సీ స్నేహా కోచింగ్‌లో.. మళ్లీ ఘన విజయం సాధించడంలో నిరుద్యోగ యువత..

: ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో శిక్షణ తీసుకున్న నిరుద్యోగులు ఉద్యోగులుగా అవకాశం : గత 6సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కళ నేరవేరుతున్న వైనం : ఉపాధ్యాయులుగా భవిష్యత్ తరలను తయారు చేయాలనదే లక్ష్యం : 2018లో డిఎస్సీలో 31మంది నిరుద్యోగుల విజయం : 2024లో ఉపాధ్యాయ అర్హత పరీక్షలో 140 మార్కులు పైబడి 21మంది విద్యార్థుల ప్రతిభ

**ఆత్మకూరు, జూన్15, ప్రభాతవార్త:**




ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోని ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూసి రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ యువతి, యువకులో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది. ఈ నేపథ్యంలోనే డిఎస్సీ శిక్షణ కోసం కర్నూలు, నంద్యాల, తెలంగాణ, కడపతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి ఆత్మకూరు ప్రాంతంలో దాదాపుగా 100లమంది నిరుద్యోగ యువతి, యువకులు డిఎస్సీలో ఘన విజయం సాధించేందుకు శిక్షణ తరగతులు తీసుకుంటున్నారు. ఆత్మకూరు పట్టణంలో ఈ శిక్షణ కేంద్రంలో ఇప్పటి వరకు ఎంత మంది అభ్యర్థులు ఉపాధ్యాయులు ఉద్యోగం సాధించారు ఉత్తీర్ణత పరీక్షలో ఎంత మంది హజరైయ్యారు. ఎన్నిమార్కులు వచ్చాయి అనే విషయాని తెలసుకుందాం. బారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుడు సమాజానికి నిజమైన మార్గదర్శి అని చెప్పవచ్చు. గురుతర బాద్యతను మించిన బాధ్యత ఇంకొకటి లేదు. అటువంటి పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి కోసం గత 6 సంవత్సరాలు స్నేహ స్టడి సర్కిల్‌లో నిరుద్యోగ యువతి, యువకులు ఎంతో కష్టపడి చదివి ఉద్యోగాని కైవసం చేసుకోవడానికి కష్టపడుతూ శ్రమిస్తున్నారు. 2018 డిఎస్సీలో ఈ కోచింగ్ సెంటరులో శిక్షణ తీసుకున్న అభ్యర్థులు 31మంది ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. 2024 ఉపాధ్యాయ అర్హత పరీక్షలో 140మార్కులు పైబడి 21మంది విద్యార్థులు తమ ప్రతిభ కనపరిచారు. స్నేహ స్టడి సర్కిల్ నిరుద్యోగ యువతి, యువకులకు, డిఎస్సీ అభ్యర్థులకు దిక్సుచిగా నిలచిందని చెప్పవచ్చు. 2024 ఉపాధ్యాయ అర్హత పరీక్షలు 100మంది విద్యార్థులు 130కిపైగా మార్కులు సాధించారు. వివిద ప్రాంతాలనుంచి అభ్యర్థులు తమ ఉపాధ్యాయ వృత్తి కోసం పోటీ పరీక్షలకు సిద్దమవుతున్నారు. 150మార్కులకు 145.87మార్కులు సాధించి రాష్ట్రంలో అద్భుత ఫలితాలు సొంతం చేసుకున్నారు. నిరుద్యోగ జీవితాలకు బాసటగానిలచిన స్థానిక స్నేహ స్టడి సర్కిల్‌ను ప్రభాతవార్త సందర్శించి అక్కడి విద్యార్థులతో ఏపి జిల్లాల నుంచి ఉన్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

కడప జిల్లా జమ్ములమడుగు ప్రాంత వాసి మస్తాన్‌వలి మాట్లాడుతూ.. నేను గత 6 సంవత్సరాలు స్నేహ స్టడిసర్కిల్‌లో శిక్షణ తీసుకుంటున్నాను. నాకు 1.5మార్కులో ఉద్యోగం రాలేదు. స్నేహస్టడిసర్కిల్ నుంచి తెలిసిన తర్వాత నా సొంత జిల్లా కడపలోని జమ్ములమడుగు ప్రాంతంలో నివాసం ఉంటానని అక్కడి నుంచి ఇక్కడి వచ్చానన్నారు. ఉపాధ్యాయులు బోదిస్తున్న తీరును బట్టీ ఇక్కడే గత 6సంవత్సరాలుగా శ్రమిస్తున్నానన్నారు. నిరుపేద విద్యార్థులకు స్టడిసర్కిల్ బాసటగా నిలుస్తుందన్నారు. 2024



ఉపాధ్యాయ అర్హత పరీక్షలో 137మార్కులు వచ్చాయన్నారు. మెగా డిఎస్సీలో నేను ఉద్యోగం కైవసం చేసుకుంటానని హర్శం వ్యక్తం చేశారు.

డిఎస్సీలో తెలంగాణ రాష్ట్రంలోని హైద్రబాద్ జిల్లాలో 3వ ర్యాంకు సాధించాను గౌసియా బేగం.. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని కురుకుంద గ్రామానికి చెందిన గౌసియాబేగం ఇటివలే తెలంగాణ రాష్ట్రంలో జరిగిన డిఎస్సీలో హైద్రబాద్ జిల్లాలో 3వ ర్యాంకు సాధించానని గుర్తు చేశారు. నేను గత ఐదేళ్లుగా ఆత్మకూరు పట్టణంలోని స్నేహస్టడి సర్కిల్‌లో ఉపాధ్యాయ శిక్షణ తీసుకుంటానని తెలిపారు. గత డిఎస్సీలో నాకు కేవలం అరమార్కులో ఉద్యోగం కోల్పోయాని వివరించారు. స్నేహ స్టడిసర్కిలో తీసుకున్న శిక్షణ చాలా ఉపయోగపడిందని దానివలనే హైద్రబాద్ జిల్లాలో 3వ ర్యాంకు సాధించి ప్రస్తుతం అమీర్‌పేటలో ప్రభుత్వ ప్రాధామిక పాఠశాలలో సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నాను. నాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరిక్షలు 145మార్కులు వచ్చాయని నేను ఇక్కడ జరగబోయో మెగా డిఎస్సీలో మరోసారి ఉద్యోగంలో విజయం సాదించడం జరుగుతుందన్నారు.

## కంపమళ్ల, పెద్దకంబలూరు, తుమ్మలపెంట గ్రామాల్లో పోలీసుల కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్

-ధృవపత్రాలులేని 20మోటారుసైకిళ్లు, 30డిపిఎల్ బాటిళ్లు స్వాధీనం - ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్



**నంద్యాల, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:**



ఆళ్లగడ్డ పోలీస్‌సబ్‌డివిజన్ పరిధిలోని మండలకేంద్రమైన కోవెలకుంట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కంపమళ్ల, రుద్రవరం మండలంలోని పెద్దకంబలూరు, కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట గ్రామాల్లో ఆదివారం తెల్లవారుఝామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. ఇందులో భాగంగా సరైన ధృవపత్రాలు లేని 20మోటారుసైకిళ్లు, 30డిపిఎల్ మద్యంబాటిళ్లను స్వాధీనంచేసుకున్నారు. నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్‌రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్ సూచనమేరకు పోలీసులు బృందాలుగా ఏర్పడి మూడుప్రాంతాల్లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలోని కోవెలకుంట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామమైన కంపమళ్లలో అనధికార బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారి నుంచి 30డిపిఎల్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రుద్రవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దకంబలూరు గ్రామంలో ధృవపత్రాలు లేని 9మోటారుసైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుమ్మలపెంటలో సరైన ధృవపత్రాలు లేని 11మోటారుసైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ప్రమోద్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన మూడు గ్రామాల్లో రౌడీషీటర్లు, అనుమానితులు, నేరచరిత గల వారి నివాసాల్లో తనిఖీలు నిర్వహించామన్నారు. ప్రజల భద్రతకోసం, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ ఆపరేషన్లు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా ఆ గ్రామాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటుచేసి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోనికి వచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న సైబర్‌క్రైమ్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించామన్నారు. రోడ్డు ప్రమాదాలు, మహిళలు,చిన్నారులపై జరిగే నేరాలు,తదితర వాటిపై అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారని డిఎస్‌పి తెలిపారు.

## డీసీఎంఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి

- డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరయాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ ఇన్‌చార్జి



**ఆలూరు, జూన్15, ప్రభాతవార్త;**

ఉమ్మడి కర్నూలు జిల్లా మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్‌గా వై.నాగేశ్వరయాదవ్‌ను నియమించారు. ఈ మేరకు ఆదివారం నంద్యాల వ్యవసాయ మార్కెట్‌యార్డులో జరిగిన చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పాల్గొన్నారు. నూతన చైర్మన్ నాగేశ్వరయాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీశాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్, డోన్ ఎమ్మెల్యే జయసూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎంఎల్‌సీ బీటీ నాయుడు, కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఆలూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీ, మంత్రులను కోరినట్లు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి తెలిపారు.

## విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం

**చాగలమర్రి, జూన్ 15, ప్రభాతవార్త:**



మండలంలోని డి.వనిపెంట చెంచు గూడెంలో ఆదివారం విద్యుదాఘాతంతో మల్కిజ్యోతికి చెందిన గుడిసె దగ్ధమైంది. విద్యుదాఘాతంతో గుడిసెలో ఒక్కసారిగా మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. దీంతో గుడిసెతో పాటు లోపల ఉన్న ఫ్రిజ్, ద్విచక్రవాహనం, టీవీ, వంటసామాగ్రి, ధాన్యం, ఇతర వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.3లక్షల నష్టం వాటిల్లింది. ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నిలిచామని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు గోపాల్ సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈ విషయాన్ని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఆయన తెలియజేశారు.

## యూత్ బ్లడ్ గ్రూప్ సేవలు అమోఘం

-సిఐ ప్రవీణ్‌కుమార్,

**బనగానపల్లె, జూన్ 15,ప్రభాతవార్తః**



యూత్ బ్లడ్ గ్రూప్ చేస్తున్న సేవా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకమని బనగానపల్లె సిఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఆదివారం యూత్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ఏసియన్ ఆసుపత్రి డాక్టర్లచే ఉచిత రక్త నాళాల వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి మంచి విశేష స్పందన లభించింది. ఈశిబిరంలో పాల్గొన్న 100 మందికి పైగా రోగులకు ఉచిత సేవలు అందించి అనంతం వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి అతిథిగా బనగానపల్లె సిఐ ప్రవీణ్‌కుమార్ పాల్గొని ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సిఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ యూత్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధులు బనగాపల్లె ప్రజల కోసం చేస్తున్న సేవలు నేటి యువతకు ఆదర్శదాయకమన్నారు. నేటి యువత సమాజం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తు నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో యూత్ బ్లడ్ గ్రూప్ సభ్యులు దాదాపీర్, సయ్యద్ వలి, నుస్రత్ ఉశేన్, మదార్, సి ఉశేన్, ఉశేన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

-మరోకరికి తీవ్రగాయాలు

**గోనెగండ్ల, జూన్, 15, ప్రభాతవార్త ;**



పెద్దనేలటూరు గ్రామం దగ్గర శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గంజహళ్లి గ్రామానికి చెందిన ప్రేమ్‌కుమార్ (25) అనే యువకుడు మృతి చెందినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు గంజహళ్లి గ్రామానికి చెందిన ప్రేమ్‌కుమార్ పత్తి పొలాలలో పనిచేసి జీవనం సాగించేవాడు. అయితే పెద్దనేలటూరు గ్రామంలో పత్తి పొలంలో పనిచేసేందుకు గాను కూలీ పని కుదుర్చుకునేందుకు గాను పోలం యజమాని దగ్గరకు వెళ్లేందకు తన స్నేహితుడు మోహన్‌తో కలసి శనివారం పొద్దుపోయాక తన ద్విచక్రవాహనంపై పెద్దనేలటూరు కు బయలు దేరారు. అక్కడ పని ముగించుకొని రాత్రి గంజహళ్లి గ్రామానికి బయలు దేరారు. అయితే పెద్దనేలటూరు గ్రామ శివార్లు దాటగానే మలుపు దగ్గర ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడిపోయింది. ప్రేమ్‌కుమార్ తల రోడ్డు పక్కనే ఉన్న బండరాతికి తగిలింది. దీంతో తీవ్రగాయాలు అయ్యాయి. అలాగే మోహన్‌కు స్వల్పగాయాలయ్యాయి. ప్రేమ్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి తల్లి బాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పంట సాగుకు రైతన్నల శ్రీకారం



**కొత్తపల్లె, జూన్ 15, ప్రభాతవార్తః**

మృగశిర కార్తె రావడంతో వాతావరణం చల్లబడింది. వర్షాలు కురువడంతో రైతులు విత్తనసాగులోనిమగ్నమయ్యారు. మండలంలోని అయా గ్రామాల్లో రైతులు విత్తనాలు నాటేందుకు సిద్ధమయ్యారు. గత నెలలో కురిసిన వర్షాలకు రైతులు పొలాలకు పశువుల ఎరువులు చల్లుకుని దుక్కిదున్ని సాగుకు సిద్దం చేశారు. వర్షాలు కురియడంతో ఆదివారం విత్తనం వేసేందుకు అనుకూలంగా ఉండడంతో పొలాల్లో ఎక్కడ చూసినా విత్తనాలు నాటడం ప్రారంభించారు. ఎదురుపాడు, జడ్డువారిపల్లె, దుద్యాల గ్రామాల్లో అత్యధికంగా మొక్కజొన్న విత్తనాలు విత్తినట్లు రైతులు చెబుతున్నారు. ఈసంవత్సరం మంచి వర్షాలు కురిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## వై నాగేశ్వర్‌రావు యాదవ్ ప్రమాణస్వీకారానికి తరలివెళ్లి బీసీ సంఘం నాయకులు

**కొలిమిగుండ్ల, జూన్ 15, ప్రభాతవార్తః**




కొలిమిగుండ్ల మండలానికి చెందిన వాల్మీకి సంఘం,బీసీ సంఘం నాయకులు ఆదివారం ఉమ్మడి జిల్లాల మార్కెట్‌యార్డు చైర్మన్ వై నాగేశ్వర్‌రావు యాదవ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివెళ్లారు. నంద్యాలలో ఉమ్మడి జిల్లాల మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఎన్నికైన వై నాగేశ్వర్‌రావు యాదవ్ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన పిలుపుమేరకు బీసీ సంఘం సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ తలారి చంద్రశేఖర్, యాదవ సంఘం నాయకులు జయరాముడు, డాక్టర్ రంగన్న యాదవ్, శివకృష్ణ యాదవ్, జనార్ధన్‌యాదవ్ ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లి ఆయన శాలువ వేసి సన్మానించారు. బీసీ సంఘం నాయకుడికి పదవి దక్కడం మాకు ఎంతో ఆనందం అని ఈసందర్భంగా తెలిపారు.

## హెచ్ మురవణి లో గుప్త నిధుల కోసం పూజలు కలకలం..!

: ఐదు మందిని అరెస్ట్ చేసిన పోలీసులు



**పెద్దకడబూరు, జూన్ 15, ప్రభాతవార్త:**

మండల పరిధిలో హెచ్ మురణి గ్రామంలో గుప్త నిధుల కోసం చేపట్టిన పూజలు కలకలం రేగాయి తమ గ్రామంలో గుప్త నిధుల తవ్వకాల కోసం గ్రామ శివారాల్లో కొంతమంది రహస్యంగా పూజలు చేస్తున్నారని గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో పెద్దకడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి పోలీసులు పూజలను అడ్డుకొని పూజలు చేస్తున్న నాలుగురు వ్యక్తులను పూజలు చేయిస్తున్న మరో వ్యక్తిని పట్టుకొని పోలీస్ స్టేషన్ స్టేషన్ కు తరలించారు గ్రామంలో రహస్యంగా పొలాల్లో గ్రామానికి చెందిన వ్యక్తి గుట్టుగా నలుగురు వ్యక్తులను తీసుకువచ్చి గుప్త నిధుల కోసం పూజలు చేస్తున్నట్లు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో చాకచక్యంగా వారిని పట్టుకుని నలుగురు పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై విలేకరులకు తెలిపారు గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జలాదివాసంలో సప్తనది సంగమేశ్వరం

- గర్భాలయంలో వేపదారు శివలింగాన్ని ముంచేత్తిన కృష్ణాజలాలు
- సప్తనదులకు, వేపదారు శివలింగానికి మహా మంగళహారతులు



**కొత్తపల్లె, జూన్ 15, ప్రభాతవార్తః**

ఏడు నదులు ఒకేచోట సంగమించే అత్యంత అరుదైన ప్రదేశం సప్తనది సంగమేశ్వర క్షేత్రం. స్కందపురాణం, శ్రీశైలం ఖండంలో వివరించినట్లు సంగమేశ్వర క్షేత్రం కలియుగంలో ఏడాది 8 మాసాలు కృష్ణవేణి మదినా తల్లి జలగర్భంలో ఉండి ఆ తరువాత నాలుగు మాసాలు మాత్రమే భక్తులచే పూజలు అందుకుంటుందని అనే పురాణ నేపథ్యంలో ఈఏడాది సప్తనది సంగమేశ్వర క్షేత్రం కృష్ణమ్మ ఒడిలో జలాదివాసంలోకి పయనించింది. ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం క్షేత్రాన్ని చుట్టుముట్టి గర్భాలయంలోకి జలాలు ప్రవేశించి వేపదారు శివలింగాన్ని ముంచేత్తాయి. స్వామివారు జలాదివాసంలోకి వెళ్లె సమయంలో వేదపండితులు స్వామివారికి సప్తనది అభిషేకాలు అర్చనలు హారతులు హోమాలతో అత్యంత పూజలు చేపట్టారు. సప్తనదిమ తల్లులకు మహా మంగళహారతి క్రతువులు పరిసమాప్తి భావించారు. ఈఏడాది ముందస్తుగా కృష్ణానదికి వరద ప్రవాహం మొదలైంది కానీ ఎగువ మహారాష్ట్ర కర్నాటక నుండి ఎలాంటి వర్షాలు లేవు. ఏడు నదుల్లో ఒకటైన భీమారది నదికి వరద పొట్టెతింది. దీంతో తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు జలాలు పెరిగాయి. వాటిని దిగువ శ్రీశైలంకు వదిలే క్రమంలో నంద్యాల జిల్లా ఆత్మకూరు నల్లమల కృష్ణానది తీరం సప్తనది సంగమేశ్వర క్షేత్రానికి భారీ వరదప్రవాహం చేరి క్షేత్రాన్ని చుట్టుముట్టాయి. గంట గంటకు పెరుగుతున్న కృష్ణావేణి జలాలు గర్భాలయంలోకి ప్రవేశించి ధర్మరాజు ప్రతిష్టించిన వేపదారు శివలింగాన్ని జలాభిషేకం చేసి కృష్ణమ్మ తల్లి సంగమేశ్వరున్ని జలాదివాసంలోకి తీసుకెళ్లింది. అనవాయితీ ప్రకారం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ, గర్భాలయంలో స్వామివారికి జలాలదివాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేపదారు శివలింగానికి అంతిహారతలు నిర్వహించారు. ఆలయ పశ్చిమ ద్వారంలో సప్తనదులకు వాయనం, గంగాదేవికి చీర సార సమర్పించి సప్తనదులకు మహా మంగళహారతి చేపట్టి సంగమేశ్వరుడి జలాదివాసానికి వేదపండితులు విడ్కోలు పలికారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేదపండితులు నదిమ తల్లులకు అంత్యపూజలు నిర్వహించి సంగమేశ్వరవాస జలాదివాస జయమంగళం అంటూ స్వామివారికి విడ్కోలు పలికారు. పలు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు సంగమేశ్వర క్షేత్రం చేరుకొని సప్తనదులతో పుణ్యస్నానాలు అచరించి స్వామివారిని దర్శించుకున్నారు.

## మనేకుర్తిలో వివాదాస్పదంగా మారిన కనకదాసు విగ్రహం ఏర్పాటు

- కోర్టు మధ్యంతర ఉత్తర్వులు బేఖాతరు - విగ్రహం తొలగింపులో అధికారుల నిర్లక్ష్యం

**ఆలూరు రూరల్, జూన్ 15, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మానేకుర్తి గ్రామంలో నిబంధనల మేరకు కాకుండ జాతీయ రహదారి 167 స్థలంలో కనకదాసు విగ్రహం ఏర్పాటుచేయడంపై కొందరు సంబంధిత జిల్లా కలెక్టర్, జాతీయరహదారి అధికారులకు, మండల రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసి ఎటువంటి అనుమతులు లేకుండ చేపడుతున్న నిర్మాణ పనులను ఆపాలని కోరారు. జాతీయ రహదారి అధికారులు సంఘట నాస్థలాన్ని సందర్శించి జాతీయరహదారి స్థలంలో విగ్రహ ఏర్పాటుకు చేపడుతున్న పనులను నిలిపేలా చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారులను కోరారు. విగ్రహనిరా్వాహకులు రాత్రి సమయంలో నిర్మాణం చేపడుతుండగా నిర్మాణాన్ని చేపట్టకుండ గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చారు. అప్పటికే బెస్ లెవెల్ వరకు కట్టడాలు సాగాయి. కోర్టు మధ్యంతర ఉత్తర్వులను బేఖాతరు చేసిన నిర్వాహకులు, అధికారులు:విగ్రహ నిర్మాణ పనులను ఆపాలని 2024సెప్టెంబరు 6న హైకోర్టులో కేసు వేయగా 2024సెప్టెంబరు 10న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులమేరకు రెవెన్యూ అధికారులు తగినచర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్తులు మండిపడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారనంగా విగ్రహనిర్వాహకులు హైకోర్టు ఉత్తర్వులు బేఖాతరు చేస్తూ 2025మే 18న మానేకుర్తి గ్రామంలో విద్యుత్‌లేని సమయంలో రాత్రి 11గంటలకు కనకదాసు విగ్రహం ఏర్పాటుచేశారు. ఈ సంఘటనపై గ్రామస్తులు కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి విగ్రహం ఏర్పాటుచేశారని కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేయగా విచారించి విగ్రహాన్ని తొలగించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహం తొలగింపులో అధికారుల జాప్యం:ఎటువంటి అనుమతులు లేకపోయినా, కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉల్లంఘించి అక్రమంగా ఏర్పాటుచేసిన విగ్రహ ఏర్పాటును తొలగించేందుకు తహశీల్దారు గోవింద్ అండర్ సెక్షన్-7, అండర్ సెక్షన్ -6 క్రింద నోటీసులు జారీచేసినా నిర్వాహకులు విగ్రహం తొలగించలేదు. రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో విగ్రహాన్ని తొలగించాల్సి ఉండగా అధికారులు జాప్యం చేస్తూ కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. హైకోర్టు ఆదేశాలను అమలుచేయని అధికారులపై ఫిర్యాదిదారుడు కంటెంట్ ఆఫ్ కోర్టు క్రింద పిటిషన్ చేస్తున్నట్లు తెలిసింది. గ్రామంలో కక్షలకు ప్రేరేపితం అవుతున్న విగ్రహ ఏర్పాటుపై న్యాయపరంగా అధికారులు ముందుకు వెళ్లకపోతే గొడవలు జరిగే అవకాశమున్నందున జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాఘవేంద్రస్వామి అన్నదాన సేవకు రూ.4.50 లక్షలు విరాళం

**మంత్రాలయం, జూన్15, ప్రభాతవార్త;**

ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో సంపూర్ణ అన్నదాన సేవకు రూ.4.50 లక్షలు విరాళంగా ముంబాయిలోని థానేకు చెందిన భక్తుడు ప్రశాంత్‌క్రిష్ణాపూర్ ఆదివారం అందజేశారు. ఈ మేరకు ఆయనకు మఠంలో స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మఠం అభివృద్ధికి కృషి చేస్తానని దాత పేర్కొన్నారు.

## గురు పౌర్ణమికి ఏకైక ఆరాధ్యుడు శ్రీకృష్ణ భగవానుడు

**కర్నూలు విద్య, జూన్ 15, ప్రభాతవార్తః**

జూలై 10న రాబోవు గురు పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరులు వారి దివ్యఆశీస్సులతో త్రైత సిద్దాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కల్లూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలుపట్టణంలోని గణేష్ నగర్, మేయర్ క్యాంపు ఆఫీసు ఏరియాల్లో త్రైత సిద్దాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంధాల ప్రచారం చేయడం జరిగింది. ఆషాడమాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వల్ల గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడుని మాత్రమే జగద్గురువుగా భావించి గురుపూజ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిదా ంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక కల్లూరు కమిటీ అధ్యక్షుడు సభ్యులు పురుశోత్తమ్ , శేషు, ప్రబోధ, ఓబులేసు, ఈశ్వరయ్య, వేణు, చరణ్, శ్రీదేవి, ప్రియాంక, లతలు పాల్గొన్నారు.

# కనువిందుగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం





**చాగలమర్రి, జూన్ 15, ప్రభాతవార్త**

మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి, సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించి భక్తులకు కనువిందు కలిగించారు. ప్రతినెల శ్రావణ నక్షత్రం సందర్భంగా గ్రామంలో శ్రీదేవి, భూదేవి, సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తారు. అనంతరం గ్రామోత్సవంలో భాగంగా ఉత్సవమూర్తులకు ఊరేగింపు నిర్వహిస్తారు. ఆలయకమిటీ ఆధ్వర్యం లో పూజారి అనిల్‌శర్మ సారధ్యంలో శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం జరిపారు. కళ్యాణ మహోత్స వానికి పలు గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరసై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవారికి హాజరై వారికి ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో గిరిజన గ్రామాల అభివృద్ధి

**- ఎస్టీ కమిషన్ ఈడీ తులసీదేవి**



**మంత్రాలయం, జూన్15, ప్రభాతవార్త;**

రాష్ట్రంలో ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు జిల్లా ఎస్టీ కమిషన్ ఈ.డి.తులసీదేవి అన్నారు. ఆదివారం మండలంలోని పరమాన్‌దొడ్డి గ్రామంలో జన్ జాతీయ గౌరవ వర్స వేడుకల్లో భాగంగా గ్రామంలోని ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ.డి. మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన గ్రామాల్లో 500 జనాభా దాటిన మూడు గ్రామాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. మంత్రాలయం మండలంలోని పరమాన్‌దొడ్డి గ్రామం ఎంపికైనట్లు తెలియజేశారు. గ్రామంలోని ప్రజలకు మౌలిక వసతులైన తాగునీరు, సీసీ రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, రైతులను ఆదుకోవడం, నూతన గృహాల నిర్మాణం, రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు తదితర పథకాలన్నింటినీ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎవరైనా సమస్య ఉంటే దరఖాస్తు రూపంలో తెలియజేయాలన్నారు. 15 రోజుల వరకు గ్రామంలో పర్యటించి అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కావునా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ.డి. సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోవిందమ్మ, సర్పంచ్ విజయభారతి, ఎంపీటీసీ ఈరన్న, ఎంపీడీఓ నూర్జహాన్, ఏఓ జీరాగణేష్, ఏపీఎం రాజశేఖర్, ఏపీఓ భక్తవత్సలం, మండల వైద్యాధికారి సురేష్, సత్యరెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారికి తల్లికి వందనం గొప్ప సమాధానం



**తుగ్గలి, జూన్ 15,ప్రభాతవార్త:**

సూపర్ సిక్స్‌పథకాలు ఎక్కడ అని ప్రశ్నించే వారికి సి.ఎం.చంద్రబాబు శుక్రవారం విడుదల చేసిన తల్లికి వందనం పథకం గొప్ప సమాధానమని బీసీ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, జయరాముడు,హోటల్ మల్లి అన్నారు. ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు దేశంలో ఏ పార్టీ చేయనంతగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అమ్మకు వందన పథకం పేద తల్లులకు అందజేసి రికార్డు సృష్టిందన్నారు. అందర్ని చదివించాఇ నాణ్యమైన విద్యకు పిల్లలు దూరం కాకూడదు అన్న లక్ష్యంతో ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేసిందన్నారు. ఎంత మంది సంతానం ఉంటే అంత మందికి తల్లికి వందనం అంధించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారచంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## తాత పత్తి పొలంలో కాడెద్దులుగా మారిన మనవళ్లు



**గోనెగండ్ల, జూన్, 15, ప్రభాతవార్త:**

పత్తి పొలంలో పంట సాళ్ల మధ్య దెంతే దున్నేందుకు గాను తమ తాత పొలంలో మనవళ్లు కాడెద్దులుగా మారారు. గోనెగండ్లకు చెందిన లక్ష్మినరసింహ పదవ తరగతి, భాస్కర్‌నాయుడు తొమ్మిదవ తరగతి చదువుతున్నారు. ఆదివారం పాఠశాలకు సెలవు కావడం తో తమ తాత కౌలుట్లయ్యనాయుడి పొలంకు మనవళ్లు వెళ్లారు. అయితే కౌలుట్లయ్య నాయుడికి పత్తి పంటలో దెంతే పట్టేందకు ఎద్దు లేక పోవడంతో విచారంతో పొలంలో కుర్చున్నాడు. దీన్ని గమనించిన మనవళ్లు తాతను విషయం అడుగగా పత్తి పంట పొలంలో దెంతే పట్టాలి కూలీ పనికి ఎద్దులు యజమాని తన ఎద్దులతో రాలేదని తెలిపారు. దీంతో మనవళ్లు ఇద్దరు తాము దెంతే పడతామని చెప్పి ఎద్దులుగా మారి తాత పొలంలో పత్తి పంట సాళ్లలో దెంతే పట్టారు. చదువుకున్న విద్యార్థులు పొలంలో ఎద్దులుగా మారి దెంతే పట్టడం వల్ల ఆ కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## అన్నదాత సుఖీభవ పథకం కింద ఇ-కేవైసి తప్పనిసరి



**గోనెగండ్ల, జూన్, 15, ప్రభాతవార్త:**

అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్దిదారులు ఇ-కేవైసీ తప్పని సరిగా చేయించుకోవాలని ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.మహమ్మద్ ఖాద్రి తెలిపారు. ఈ సందరభంగా ఏడీఏ మహమ్మద్ ఖాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక రైతు అన్నదాత సుఖీభవ పథకం కింద ఇ కేవైసి చేసుకుంటేనే అర్హుత పొందుతారని అన్నారు. అలాగే ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు మరియు ఎంపీఈవో లను సంప్రదించి ఇ-కేవైసి పూర్తి చేసుకోవాలని అన్నారు. ఓటీపీ ద్వారా నమోదు చేసే అవకాశం లేదు. కాబట్టి రైతులందరు రైతుసేవా కేంద్రానికి వెళ్లి ఇ-కేవైసి చేయించుకోవాలని కోరారు. ఇ-కేవైసి చేయించుకొని రైతులకు ఈ పథకం మంజూరు కాదు అన్నారు. ఇ-కేవైసి చేయించుకోవడానికి చివరి తేది ఈనెల 20-6-2025 వరకు ఉందని తెలిపారు.

## కామ్రేడ్ మహానందరెడ్డి సేవలు మరువలేనివి...

**- ప్రజా సంఘాల నాయకులు - ఘనంగా కామ్రేడ్ మహానందరెడ్డి సంస్మరణ సభ**



**ఆదోనిలీగల్, జూన్15, ప్రభాతవార్త;**

కార్మిక ప్రజా పోరాటాల నాయకుడు కామ్రేడ్ మహానందరెడ్డి సంస్మరణ సభను ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళ ఆంజనేయస్వామి కళ్యాణ మండపంలో జరిగింది. మహానందరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎ.సి.శ్రీకాంత్‌రెడ్డి, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అశోక్‌నందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మల్లికార్జున, మెట్రో షూఅధినేత శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ మహానందరెడ్డి సేవలు మరువలేనివన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై అనేక పోరాటాలు చేశారన్నారు. ఆయనను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లుబావి రాజు, సీపీఎం సీనియర్ నాయకులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశులు, రాధాకృష్ణ, హనుమంతరెడ్డి, పాండురంగ, అయ్యన్న, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## పి ప్రసాద్ అకస్మిక మృతి తీరని లోటు

**-ఆయన ఆశయాలు కొనసాగిస్తాం**



**కర్నూలు విద్య, జూన్ 15, ప్రభాతవార్తః**

ఎస్టీయు మాజీ జిల్లా అధ్యక్షుడు పి ప్రసాద్ అకస్మిక మృతి తీరని లోటని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికే జనార్ధన్‌లు రాష్ట్ర పూర్వపు ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్నలు పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన పి ప్రసాద్ అకస్మికంగా గుండెపోటుతో 05-05-2025 చాగలమర్రిలో మరణించడం దుదృష్టకరమన్నారు. స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవనం నందు పి ప్రసాద్ సంస్కరణ సభ జిల్లా అధ్యక్షుడు గోకారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్బంగా గోకారి, టికే జనార్ధన్, హెచ్ తిమ్మన్న, జిల్లా అధ్యక్షులు సి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, బి వెంకటేశ్వర్లు, వీరచంద్రయాదవ్, సీనియర్ నాయకులు బసవరాజు, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయ మిత్రులు హాజరయి ప్రసాద్‌రావు అమరహేహై ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలుచేస్తు పూలమాలలతో ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందరభంగా వారు మాట్లాడుతూ పి ప్రసాద్ గుండెపోటుతో అకస్మికంగా మరణించడం దురదృష్టకరమని తెలిపారు ప్రసాద్‌రావు నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన ఎస్టీయు నాయకుడిగా ఉంటూ విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి తను చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కుమారుడు జయచంద్రనాథ్, కుమార్తె దివ్వశ్రీ, కోడలు శ్వేత, అల్లుడు హరిప్రసాద్, సోదరుడు ఆంజనేయులు సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో సీట్లను పెంచాలని డీఈఓకు వినతి

**- కర్నూలుకు వెళ్లి డీఈఓను కలిసి విన్నవించిన ఆలూరు ఎమ్మెల్యే**



**ఆలూరు, జూన్15, ప్రభాతవార్త;**

ఆలూరు నియోజకవర్గంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) పాఠశాలల్లో 20 శాతం మేర సీట్లు పెంచాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి డీఈఓ శామ్యూల్‌పాల్‌ను కోరారు. ఈ మేరకు ఆదివారం కర్నూలులో డీఈఓను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను విన్నవించారు. ఆలూరు నియోజకవర్గంలో బాలికల విద్యకు పెద్దపీట వేయాలని, బాలికలు అక్షరాస్యత పెంపుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. స్పందించిన డీఈఓ కేజీబీవీల్లో సీట్ల పెంపుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## యల్.నగరంలో సమగ్రసస్యరక్షణపై రైతులకు అవగాహన



**వెల్దుర్తి, జూన్15, ప్రభాతవార్త:**

మండలంలోని యల్.నగరం గ్రామంలో బొటానికల్ బేస్డ్ ఫెస్టిసైడ్స్ దిగ్గజం కే.బీ.బయోఆర్గానిక్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ కంపెనీ మార్కెటింగ్, డెవలప్‌మెంట్ అధినేత సి.అనిల్‌కుమార్‌యాదవ్ హాజరయ్యారు. ఆయన సేల్స్ ఆఫీసర్ డి.దిలీప్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆముదం, మామిడి, ప్రత్తి, మిరప మొదలగు పంటలలో చేపట్టవలసిన సమగ్రసస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. రైతులు తమ పంట పొలాల్లో ఆశించే కీటకాలు, తెగుళ్లు, పోషకాల యాజమాన్య చర్యలు గురించి నిపుణుల సలహాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది గ్రామ రైతులు తదతరులు పాల్గొన్నారు.

## ఇస్లాంపేట ఊర్దు స్కూలులో విద్యార్థి మిత్ర కిట్లు పంపిణి

**: 6వ వార్డు టిడిపినాయకుడు ఎస్ఎండి గౌస్‌ఆజం**



**ఆత్మకూరు, జూన్15, ప్రభాతవార్త:**

విద్యార్థులకు కూటమి ప్రభుత్వంలో నాణ్యమైన విద్యను అందిస్తుందని 6వ వార్డు టిడిపి నాయకులు ఎస్ఎండి గౌస్ఆజం తెలిపారు. పట్టణంలోని ఇస్లాంపేట నందు ఊర్దు, ఇంగ్లీష్ మీడియం స్కూలులో విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు, పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు అంజేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన బోజనం, విద్యా అందించి విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దుతామన్నారు. తల్లికి వందనం అందించి మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హుసేన్‌సాహెబ్, యూనిట్ ఇంచార్జ్ అన్సర్‌అలి, విద్యా కమిటి వైస్ చైర్మన్ ఎస్ఎండి ఇబ్రహీం, వార్డు టిడిపి నాయకులు రసూల్, చేపల మాబాష, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంకు వచ్చిన మంత్రిని కలిసిన పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి



**మంత్రాలయం, జూన్15, ప్రభాతవార్త;**

మంత్రాలయంకు వచ్చిన ఆర్అండ్‌బి శాఖ మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డిని ఆదివారం కర్నూలు జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి కలిశరు. శ్రీ రాఘవేంద్రస్వామి చిత్రపటాన్ని మంత్రికి అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధిఇ కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి యల్లారెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమరనాథ్‌రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కో ఆర్డినేటర్ విజయరామిరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి వట్టేప్ప గారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# జలాదివాసంలో.. సప్తనది సంగమేశ్వరం

- గర్భాలయంలో వేపదారు శివలింగాన్ని ముంచేత్తిన కృష్ణాజలాలు
- సప్తనదులకు, వేపదారు శివలింగానికి మహా మంగళహారతులు





**కొత్తపల్లె, జూన్ 15, ప్రభాతవార్త:** ఏడు నదులు ఒకేచోట సంగమించే అత్యంత అరుదైన ప్రదేశం సప్తనది సంగమేశ్వర క్షేత్రం. స్కందపురాణం, శ్రీశైలం ఖండంలో వివరించినట్లు సంగమేశ్వర క్షేత్రం కలియుగంలో ఏడాది 8 మాసాలు కృష్ణవేణి మదినా తల్లి జలగర్భంలో ఉండి ఆ తరువాత నాలుగు మాసాలు మాత్రమే భక్తులచే పూజలు అందుకుంటుందని అనే పురాణ నేపధ్యంలో ఈఏడాది సప్తనది సంగమేశ్వర క్షేత్రం కృష్ణమ్మ ఒడిలో జలాదివాసంలోకి పయనించింది. ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం క్షేత్రాన్ని చుట్టుముట్టి గర్భాలయంలోకి జలాలు ప్రవేశించి వేపదారు శివలింగాన్ని ముంచేత్తాయి. స్వామివారు జలాదివాసంలోకి వెళ్లె సమయంలో వేదపండితులు స్వామివారికి సప్తనది అభిషేకాలు అర్చనలు హారతులు హోమాలతో అత్యంత పూజలు చేపట్టారు. సప్తనదిమ తల్లులకు మహా మంగళహారతి క్రతువులు పరిసమాప్తి భావించారు. ఈఏడాది ముందస్తుగా కృష్ణానదికి వరద ప్రవాహం మొదలైంది కానీ ఎగువ మహారాష్ట్ర కర్నాటక నుండి ఎలాంటి వర్షాలు లేవు. ఏడు నదుల్లో ఒకటైన భీమారది నదికి వరద పొట్టెత్తింది. దీంతో తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు జలాలు పెరిగాయి. వాటిని దిగువ శ్రీశైలంకు వదిలే క్రమంలో నంద్యాల జిల్లా ఆత్మకూరు నల్లమల కృష్ణానది తీరం సప్తనది సంగమేశ్వర క్షేత్రానికి భారీ వరదప్రవాహం చేరి క్షేత్రాన్ని చుట్టుముట్టాయి. గంట గంటకు పెరుగుతున్న కృష్ణావేణి జలాలు గర్భాలయంలోకి ప్రవేశించి ధర్మరాజు ప్రతిష్టించిన వేపదారు శివలింగాన్ని జలాభిషేకం చేసి కృష్ణమ్మ తల్లి సంగమేశ్వరున్ని జలాదివాసంలోకి తీసుకెళ్లింది. అనవాయితీ ప్రకారం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ, గర్భాలయంలో స్వామివారికి జలాలదివాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేపదారు శివలింగానికి అంతిహారతులు నిర్వహించారు. ఆలయ పశ్చిమ ద్వారంలో సప్తనదులకు వాయనం, గంగాదేవికి చీర సార సమర్పించి సప్తనదులకు మహా మంగళహారతి చేపట్టి సంగమేశ్వరుడి జలాదివాసానికి వేదపండితులు విడ్కోలు పలికారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేదపండితులు నదిమ తల్లులకు అంత్యపూజలు నిర్వహించి సంగమేశ్వరవాస జలాదివాస జయమంగళం అంటూ స్వామివారికి విడ్కోలు పలికారు. పలు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు సంగమేశ్వర క్షేత్రం చేరుకొని సప్తనదులతో పుణ్యస్నానాలు అచరించి స్వామివారిని దర్శించుకున్నారు.

## సబ్ కలెక్టర్ ను కలిసిన తాసిల్దార్



**ఆదోని జూన్15 ప్రభాతవార్త :**
ఆదోని తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఎం ఏ రాజేష్ ఆదివారం ఆదోని సబ్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు ఆదోని సబ్ కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసి మౌర్య భరద్వాజ్ కి పూల మొక్క అందజేశారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



**బనగాపల్లె, జూన్ 15, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణ వైఎస్సార్‌పార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్ బెంగుళూరులోని ప్రైవేట్ ఆసుపత్రి నందు కిడ్నీ స్టోన్స్ అపరేషన్ చికిత్స పొంది డిశ్చా కావడంతో విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుసుకున్నారు. ఆయన వెంట వైసీపీ లీగల్‌సెల్ అడ్వయిజర్ లాయర్ అబ్దుల్ ఖైర్, బనగానపల్లె పట్టణ మాజీ ఉప సర్పంచ్ అబ్దుల్ ఖైస్, కైపె మురళిమోహన్‌రెడ్డి, భానుముక్కల సహకార సంఘం మాజీ కన్వీనర్ నీలి శ్రీనివాసులు, అంజాంద్, అంబటి రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాపురంలో తాగునీటి ఎద్దడి..

– ఇబ్బందుల్లో ప్రజలు
– పట్టించుకోని అధికారులు

**హొలహర్వి, జూన్14, ప్రభాతవార్త;**
మండలంలోని బాపురం గ్రామంలో గత మూడు రోజులుగా తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఏర్పడింది. ఆపురం రిజర్వాయర్ నుంచి 35 గ్రామాలకు తాగునీటి సరఫరా అవుతుంది. అయితే పంపింగ్ మోటార్ కాలిపోడంతో మూడు రోజులుగా తాగునీటి ఎద్దడి నెలకొంది. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కి.మీ. దూరంలో ఉన్న రిజర్వాయర్ నుంచి ఎద్దుల బండి, సైకిల్ మోటార్ ద్వారా నీటిని తెచ్చుకుంటున్నామని ప్రజలు వాపోతున్నారు. పంపింగ్ మోటార్ కాలిపోయి రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాపురం గ్రామంలో తాగునీటి సమస్య తీర్చాలని కోరుతున్నారు.

## కరాటే, సిలంబం పోటీలు ప్రారంభం

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 15 ప్రభాతవార్త :**
జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో అంతర్ పాఠశాలల క్రీడోత్సా వాలలో భాగంగా ఆదివారం కర్నూల్ స్టేడియంలో జరిగిన కరాటే మరియు సిలంబం మార్షల్ ఆర్ట్స్ పోటీలకు వివిధ పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను జిల్లా ఒలంపిక్ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.సునీల్ కుమార్ పాల్గొని ప్రారంభించరు . ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత 15 సంవత్సరాలుగా క్రీడా స్ఫూర్తిని చాటే ఉద్దేశం తో ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహస్తున్నామన్నరు, క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలవాలని అయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోటీల నిర్వహణ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్, మాస్టర్స్ చంద్రశేఖర్, రమణ, యూనియన్ బాంక్ మేనేజర్, నాగేశ్వరరావు గయాజుద్దీన్, షకీల్ అహ్మద్, మున్నాఫ్ తదితరులు పాల్గొన్నారు



## కూటమి ప్రభుత్వ ప్రజా వెన్నుపోటులో పుస్తకావిష్కరణ



**బనగానపల్లె జూన్ 15, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని ఐదుకోట్ల మంది ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిన వెన్నుపోటుపై వైఎసా ర్సర్‌పార్టీ విభాగం రూపొందించిన పుస్తకాన్ని బనగానపల్లె నియోజకవర్గ మాజీ కాటసాని రామిరెడ్డి ఆదివారం అవిష్కరించారు. పట్టణంలోని వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలకు వైయస్ జగన్ అంటే నమ్మకమని పేర్కొన్నారు. నేడు సూపర్ సిక్స్ అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న ఘనత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది అన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని తెలిపారు. నాడు పేద విద్యార్థులు సైతం మెడికల్ విద్యను అభ్యసించాలని 17 మెడికల్ కళాశాలలు తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. నేడు మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడదని పేర్కొన్నారు. రా ్యంకులు వచ్చినా కూడ మెడికల్ సీట్లు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నీట్ విద్యార్థులని తెలిపారు. రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ వైఎస్సార్ పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్న కూటమి ప్రభుత్వమని తెలిపరు. నాడు అమ్మఒడిలో రూ.1000లు జగన్ ట్యాక్స్ కడుతున్నారంటూ నానా హంగామా చేసి లోకేష్ అని చెప్పారు. నేడు మీరు తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు ఏవరికి ట్యాక్స్ కడుతున్నారంటే సూటిగా ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో భానుముక్కలసహకార సంఘం మాజీ చైర్మన్ నీలి శ్రీనివాసులు, వైసీపీ నాయకులు కైప మురళిమోహన్‌రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, అంబటి రవిరెడ్డిలు పాల్గొనా న్నారు.

## ఇచ్చిన ప్రతి హామీ అమలు..



**ఆదోని జూన్ 15 ప్రభాతవార్త :**
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సూపర్ సిక్స్ లో భాగంగా అన్ని హామీలను కూటమి ప్రభుత్వం అమలుపరుస్తుందని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు అన్నారు. ఆదివారం నియోజకవర్గం లో ఆదోని నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో తల్లికి వందనం డబ్బులు పడిన విద్యార్థులు ఈరోజు ఉమాపతి నాయుడు ఆఫీస్ దగ్గరికి వచ్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అలానే డబ్బులు పడిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మీనాక్షి నాయుడుకి, ఉమాపతి నాయుడుకి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ . ఒకేరోజు పదివేల కోట్ల రూపాయలు పైగా తల్లుల ఎకౌంట్లో జమ చేయడం దేశ చరిత్రలో ఒక రికార్డ్. ప్రతి ఒక్కరూ గర్వపడే విధంగా సుపరిపాలనకు తొలి అడుగులోనే సూపర్ సిక్స్ వైసిపి ఎంతమంది ఉంటె అంతమంది పిల్లలకు అమ్మఒడి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఒక్కరికే అని మోసం చేశారు. చంద్రబాబు గారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ నలుగురు పిల్లల ఉన్న తల్లులకు కూడా తల్లికి వందనం అమలు చేస్తూ ఎకౌంట్లో 60 వేల రూపాయలు జమ చేశారు. పాతిక లక్షల మందికి అమ్మ ఒడి డబ్బులు ఎగ్గొట్టిన జగన్మోహన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తున్నాడు. అన్నదాత సుఖీభవ డబ్బులు కూడా రైతుల ఆకౌంట్లో ఈ నెలలోనే జమ చేస్తాం. ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. అన్న క్యాంటీన్లతో కూటమి ప్రభుత్వం ప్రతిరోజు లక్షలాదిమంది పేదల ఆకలి తీరుస్తుంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏడాదికి 34 వేల కోట్లు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ లబ్ధిదారులకు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు. విశాఖ ఉక్కుకు కేంద్ర నిధులు సాధించడంతోపాటు.. విశాఖ రైల్వే జోన్ కూడా తొలి ఏడాదిలోనే సాధించి పాతిక లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువస్తున్నారు. సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించిన ఘనత మంత్రి నారా లోకేష్ ది. విద్యాశాఖ పై రాజకీయ ప్రభావం కనిపించకుండా నోట్ బుక్స్, పుస్తకాల పై రాజకీయ నేతల బొమ్మలకు చరమగీతం పాడి.. మధ్యాహ్నం భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆరోగ్యవంతంగా ఉండడమే లక్ష్యంగా లోకేష్ పనిచేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభం రోజే తల్లికి వందనం నిధులు జమతోపాటు.. పుస్తకాలు, నాణ్యమైన కిట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఏడాదిలో రికార్డు స్థాయిలో 400 కోట్ల రూపాయలు బాధితులకు అందించాం. ఎప్పుడు జీతాలు వస్తాయో తెలియని దుస్థితి నుండి ఒకటవ తేదీనే జీతాలు ఎకౌంట్లో జమ అయ్యేలా ఆర్థిక స్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగస్వామి నాయుడు, రామస్వామి, శంకర్, మల్లికార్జున, గనేకల్ విరుపాక్షి, అన్వర్ భాష, అయ్యన్న, శ్రీనివాసాచారి, లక్ష్మీనారాయణ, బసవరాజు, కృష్ణారెడ్డి, సోమనాథ్, నాగరాజ్, వలమన్న, ఈరన్న, లక్ష్మన్న, బొజ్జ రెడ్డి, ఈరన్న, ధన సింగ్, నాగప్ప, సయ్యద్. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## భక్తుల సౌకర్యార్థం మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు : బీసీ రాజారెడ్డి

: కీ.శే. బీసీ గుర్రెడ్డి , బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ప్రార్థన మందిరాలలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్
: ఖాజీవాడ మజీదు, క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీస్ చర్చి నందు ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ను ప్రారంభించిన బీసీ రాజారెడ్డి
: ఇప్పటివరకు నాలుగు ప్రార్థన మందిరాలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ ప్రారంభం



**బనగానపల్లె రూరల్ ( జూన్ 15) ప్రభాతవార్త:**
ప్రార్థన మందిరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికం అడ్వైజరీ మెంబర్, అరుణ భారతి సాహితి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు,బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలోని ఖాజీవాడ మజీదు, క్రిస్టియన్ బ్రదరన్ అసెంబీస్ చర్చి నందు ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ను బీసీ రాజారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఆయా ప్రార్థన మందిరాల వద్దకు చేరుకున్న బీసీ రాజారెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బీసీ రాజారెడ్డి ఉచిత కూలింగ్ వాటర్ ప్లాంట్స్ ను ప్రారంభించి ప్రార్థన మందిరాల వారికి అంకితం చేశారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ... నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బీసీ గుర్రెడ్డి , బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చెప్పిన మాట మేరకు ఇప్పటివరకు బనగానపల్లె పట్టణంలో నాలుగు ప్రార్థన మందిరాలలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం చేశామన్నారు. ఇందుకోసం రూ. 6 లక్షల సొంత నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. త్వరలో మరికొన్ని ప్రార్థన మందిరాలలో వాటర్ ప్లాంట్స్ ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ రాజారెడ్డి తెలిపారు. తాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మందిరాల వారికి సూచించారు. జీవకోటికి నీరు మూలాధారం అని అలాంటి నీటిని పొదుపుగా వాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బనగానపల్లె పట్టణంలోని అన్ని ప్రధాన మజీదులు, దేవాలయాలకు, చర్చిలకు మాత్రమే ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రార్థన మందిరాల వారి కోరిక మేరకు 100 నుంచి 1500 లీటర్ల కెపాసిటీ గల ప్రీమియం క్వాలిటీ వాటర్ ప్లాంట్ తో పాటు 80 లీటర్ల కెపాసిటీ గల బ్లూ స్టార్ కంపెనీకి చెందిన కూలింగ్ వాటర్ మిషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్స్ ప్రారంభించి వాటిని ఆయా ప్రార్థన మందిరాలకే అంకితం చేస్తామన్నారు. ప్లాంట్ పై పూర్తి సర్వహక్కులు ప్రార్థన మందిరాల వారికే కలిగి ఉంటాయన్నారు. ప్లాంట్ నిర్వహణ ఇతరత్రా బాధ్యతలు వారే చూసుకోవాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఆయా ప్రార్థన మందిరాల మత పెద్దలు ప్రార్థనలు చేసి బీసీ రాజారెడ్డిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ , క్రిస్టియన్ సోదరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**నంద్యాల, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి**
ఈనెల 16న సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నందున సోమవారం ఉదయం 9.30గంటలకు ప్రారంభం కావాల్సిన పిజిఆర్ఎస్ 10.30గంటలకు మారు ్చేశామన్నారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారాన్ని టోల్‌ఫ్రీనెంబరు 1100కు కాల్‌సెంటరుకు సంప్రదించి తెలుసుకోవచ్చునన్నారు. దరఖాస్తుదారులు ప్రస్తుత సమాచారాన్ని మీకోసం.ఎపి.గవ్.ఇన్ వెబ్‌సైట్‌లో తెలుసుకోవడంతో పాటు అర్జీలను నమోదు చేసుకోవచ్చునన్నారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలకేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో డివిజన్ స్థాయిలో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఉదయం 10.30గంటలకు అధికారులంతా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## తల్లికి వందనంపై వైసీపీవి అసత్య ఆరోపణలు.

: అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం.
: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విద్యార్థులు.
: టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె అది కృష్ణమ్మ ఆధ్వర్యంలో.



**ఆదోని జూన్ 15 ప్రభాతవార్త :**
చదువు ఒకటే భవిష్యత్‌ను మారుస్తోందని అన్నారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెరుగైన విద్యాభోదన అందిస్తున్నా. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. ఆదివారం నియోజకవర్గం లోని మండగిరి గ్రామపంచాయతీ నందు టీడీపీ నాయకుడు బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జి మరియు టీడీపీ రాష్ట్ర కార్యానర్వాహక కార్యదర్శి గుడిసె అది కృష్ణమ్మ హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ తల్లికి వందనం పథకంపై వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కృష్ణమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందిస్తున్నామని తెలిపారు. ఏపీవ్యాప్తంగా తల్లికి వందనం పథకాన్ని 65లక్షల మందికి కూటమి ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. అనంతరం తల్లికి వందనం పథకాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని కృష్ణమ్మ స్పష్టం చేశారు చదువు ఒకటే భవిష్యత్‌ను మారుస్తుందని అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శమని ఉద్ఘాటించారు. విద్యార్థులకు సిలబస్‌లో అనేక మార్పులు చేస్తున్నామని అన్నారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెరుగైన విద్యాభోదన అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్‌కు తమ ప్రభుత్వం మంచి బాటలు వేస్తోందని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామన్నారు కానీ.ఒకరికే ఇచ్చారని అన్నారు. వైసీపీ చేస్తున్న ఆరోపణలను ప్రజలు అర్థం చేసుకోవాలని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు దారుణంగా ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తల్లితండ్రులు తమ పిల్లలను మంచిగా చదివించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు సైతం మంచి విద్య అవసరమని అన్నారు. తల్లికి వందనం పథకం అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యను పూర్తిగా విస్మరించిందని విమర్శలు చేశారు. గత ప్రభుత్వం కేవలం సంక్షేమంపై మాత్రమే దృష్టి పెట్టిందని.. అభివృద్ధిని విస్మరించిందని ఆమె ఆరోపించారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు వడ్డెమాన్ గోపాల్ లక్ష్మికాంత్ రెడ్డి సాదిక్ వాలి చిరంజీవి విజయ్ దేవేంద్ర భాస్కర్ నరసింహ చిట్టి లక్ష్మి నారాయణ కుప్పగల్ హనుమంతు నాగరాజు అంజి కపటి జగదీష్ నేయులు టీడీపీ నాయకులు పాలుగొన్నారు.